"మధురమైన పిల్లలూ - మాయ వ్యాధి నుండి విముక్తులు అయ్యేందుకు జ్ఞానం మరియు యోగం యొక్క ఆపిల్ ను రోజూ తింటూ ఉండండి"

ప్రశ్న:- కర్మాతీత అవస్థలోకి వెళ్ళే పురుషార్థం ఏమిటి?

జవాబు:- ఎలాంటి అభ్యాసం చేయాలంటే, బుద్ధిలో కేవలం తండ్రి తప్ప ఇంకెవ్వరి స్మృతి ఉండకూడదు. అంత మతి సో గతి... (అంతిమ సమయంలో ఏ స్మృతితో చనిపోతారో, అటువంటి జన్మ లభిస్తుంది) బుద్ధిలో ఇంకెవ్వరి స్మృతి ఉండనటువంటి అవస్థ ఎప్పుడైతే ఏర్పడుతుందో, అప్పుడు సదా హర్షితంగా కూడా ఉంటారు మరియు కర్మాతీత అవస్థను కూడా పొందుతారు. ఆత్మాభిమానులుగా అవ్వడమే మీ పురుషార్థము. ఆత్మ, ఆత్మను చూసినట్లయితే, ఆత్మతో మాట్లాడినట్లయితే, సంతోషం కలుగుతూ ఉంటుంది. స్థితి అచంచలంగా అవుతుంది.

గీతము:- నీవే తల్లివి... (తుమ్హీ హో మాతా...)

ఓంశాంతి. గాయనమైతే యథార్థమైనది ఎందుకంటే మొత్తం సృష్టి యొక్క రచయితను మరియు ఎవరి ద్వారానైతే రచన చేస్తారో, వారినే మాతా-పిత అని అంటారు. రచయిత అని ఏ సాకారుడిని లేక ఆకారుడిని అనరు. రచయిత అని ఒక్క నిరాకారుడినే అంటారు. ఇప్పుడు ఈ వివేకం పిల్లలైన మీకు లభించింది, వారైతే కేవలం పాడుతారు. భక్తుల బుద్ధిలో కేవలం ఇదే ఉంటుంది - భక్తి చేయాలి, అంతే, కానీ ఎవరిని భక్తి చేయాలి అనేది ఏమీ తెలియదు. ఎవరినైతే మాతా-పితా అని అంటారో, భక్తి అనేది ఆ ఒక్క భగవంతునికే చేయాలి, అంతేకానీ వందలాది మందికి కాదు. భగవంతుడు వచ్చి భక్తులకు భక్తి ఫలాన్ని ఇస్తారని అంటారు. ఫలము లేక వారసత్వము, విషయం ఒక్కటే. బిడ్డ జన్మించినప్పుడు మాతా-పితల వారసత్వం యొక్క ఫలం లభిస్తుంది. ఇకపోతే, ఈ గాయనమైతే భక్తి మార్గానిది. మీరు వచ్చి మాకు భక్తి ఫలాన్ని ఇవ్వండి అని స్మృతి చేస్తారు. జ్ఞానం మరియు భక్తి అని కూడా అంటారు. భక్తికి ఫలము జ్ఞానము. భక్తి ఎప్పటి నుండి ప్రారంభమైంది అనేది నిజానికి ఇప్పుడు మీకు తెలుసు. ఇది ఇంకెవ్వరికీ తెలియదు. జ్ఞానం యొక్క సమయము పగలు, భక్తి యొక్క సమయము రాత్రి. రాత్రి మరియు పగలు, తప్పకుండా సగం-సగం ఉంటాయి, శాస్త్రాలలో కల్పం యొక్క ఆయువును ఎక్కువగా రాసేసారు. జ్ఞానానికి ఎక్కువ సమయాన్ని ఇచ్చారు మరియు భక్తికి తక్కువ సమయాన్ని ఇచ్చారు. ద్వాపర-కలియుగాల ఆయువును తక్కువగా చూపించారు. ఈ రాత్రి మరియు పగలు యొక్క పూర్తి లెక్క అయితే లేదు. కృష్ణ పక్షము మరియు శుక్ల పక్షము అని కూడా అంటారు. శాస్త్రాలలో ఈ పదాలు ఉన్నాయి. మీరు శాస్త్రాలను నమ్మరు అన్నప్పుడు, మరి శాస్త్రాలలోని పదాలను ఎందుకు తీసుకుంటారు అని అంటారు. అప్పుడు మీరు అర్థం చేయించాలి - ఫలానా శాస్త్రంలో ఇది రైట్ కాదు, ఇది రైట్ అని చెప్తూ శాస్త్రాల సారాన్ని అయితే బాబానే తెలియజేస్తారు. రిఫరెన్స్ నైతే తప్పకుండా ఇవ్వాల్సి ఉంటుంది. ఎలాగైతే ఇప్పుడు ప్రదర్శనీలలో చిత్రాలను చూపిస్తారు, హనుమంతుడు, గణేశుడు, వామనావతారము మొదలైనవి... అర్థం చేయించేందుకైతే చూపించాల్సి ఉంటుంది కదా. ఏ విషయాలైతే తప్పుగా ఉన్నాయో, వాటిని వర్ణించి, ఆ తర్వాత రైట్ ఏమిటి అన్నది అర్థం చేయిస్తారు.

శివాయ నమః అని ఇప్పుడు బాబా మహిమను పాడుతారు. తర్వాత త్వమేవ మాతాశ్చ పితా... అని రాసారు. పేరైతే కావాలి కదా. మా తండ్రి ఎవరు అన్నది మనుష్యులకు తెలియదు. ఓ గాడ్ ఫాదర్ అని అంటారు కూడా. బుద్ధి అటువైపుకు వెళ్తుంది. మనుష్యులు ప్రార్థనలు మొదలైనవి చేస్తారు, వారికి పరమపిత పరమాత్మ పరలోకంలో నివసిస్తారని తెలుసు. బ్రహ్మా, విష్ణు, శంకరులను స్మృతి చేసినట్లయితే, బుద్ధి సూక్ష్మవతనానికి వెళ్తుంది. ఫస్ట్, సెకెండ్, ఆ తర్వాత థర్డ్ ఫ్లోర్ ఉంది. ఇప్పుడు ముఖ్యమైన విషయమేమిటంటే, తండ్రిని మర్చిపోయారు. బాబా వచ్చి ఫిర్యాదు చేస్తారు. మీరు నన్ను ఎంతగా నిందించారు. ఏ తండ్రైతే సర్వులకు సద్గతినిచ్చేవారో, అందరూ కూర్చుని వారిని నిందించారు. యదా యదాహి... అనేది భగవానువాచ కదా. భారతవాసులు తమ ధర్మాన్ని నిందిస్తారు. ఈశ్వరుడు సర్వవ్యాపి అని అంటారు. అందరిలోనూ ఈశ్వరుడు ఉన్నారా? అని అడిగితే, తాబేలు అవతారము, చేప అవతారము, వరాహ అవతారము... అని అంటారు. తండ్రైతే భారతవాసులైన పిల్లలకే చెప్తారు ఎందుకంటే పిల్లలే నిందిస్తారు. ఈ మధురమైన బిడ్డ (బ్రహ్మా) కూడా నిందించేవారు. ఈ నిందించడం కూడా డ్రామాలో నిశ్చితమై ఉంది. అందుకే,

పాపాత్ములుగా అవుతారు. తండ్రైతే అందరినీ పావనంగా చేసారు ఎందుకంటే వారు పతితపావనుడు. పావనంగా చేసి విశ్వానికి యజమానులుగా చేస్తారు. తయారుచేసేటువంటి తండ్రిని ఎంతగా నిందిస్తారు! ఎప్పుడైతే అర్థం చేయిస్తారో, ఆ సమయంలో ఒప్పుకుంటారు. నిజంగా మీ మాట రైట్ అని ఇంతమంది సంతకం చేసారని సమాచారం కూడా వస్తుంది. ఇప్పుడు శ్రీమత్ భగవద్గీత అని అంటారు కావున భగవంతునిది శ్రేష్ఠాతి శ్రేష్ఠమైన మతము... ఉన్నతోన్నతమైనవారి యొక్క మతం కూడా ఉన్నతంగా ఉంటుంది కదా. వారు వచ్చి పతిత భ్రష్టాచారులను, శ్రేష్ఠాచారులుగా చేస్తారు. కనుక మొట్టమొదట ఒక్కరి పరిచయాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. పిల్లలైన మీలో కూడా నంబరువారుగా అయితే ఉండనే ఉన్నారు. చాలామంది పిల్లలు రాస్తారు - బాబా, ఏం చేయాలి, మాయా తుఫాన్లు మమ్మల్ని నిలవనివ్వడం లేదు, ఈ-ఈ వికారాలు మమ్మల్ని విసిగిస్తున్నాయి అని. తండ్రి అంటారు, మీరు వీటిపై విజయాన్ని పొందాలి. లేదంటే పద భ్రష్టులైపోతారు. ఒకవేళ శిక్షణ ఇచ్చేవారే అలాంటి పని ఏమైనా చేసినట్లయితే, తప్పకుండా ఇతరులకు సంశయం కలుగుతుంది - స్వయం వీరి నడవడికే ఇలా ఉంది మరియు ఇతరులకేమో ఇలా అర్థం చేయిస్తున్నారు అని. వికారాలు కూడా కొన్ని సెమీగా ఉంటాయి, సతో, రజో, తమో అనేది ప్రతి విషయంలోనూ ఉంటుంది. సత్యయుగాన్ని సతో, ఉన్నతమైన అని అంటారు, కలియుగాన్ని తమో, నీచమైన అని అంటారు. ప్రపంచాన్ని భ్రష్టాచారీ అని అంటారు. కానీ స్వయాన్ని ఎవరూ భ్రష్టాచారులుగా భావించరు. తండ్రి అర్థం చేయిస్తారు, ఈ రావణ రాజ్యంలో శ్రేష్ఠాచారులు ఒక్కరు కూడా లేరు. ఉన్నతోన్నతమైనవారు ఎవరు? అని ఎవరినైనా అడిగారనుకోండి, భగవంతుడు అని అంటారు. వారి కర్తవ్యం గురించి తెలుసా? తెలియదు. లేదంటే ఇలా అంటారు, సన్యాసులే ఉన్నతమైనవారు ఎందుకంటే పవిత్రంగా ఉంటారు అని. స్వయం కూడా సన్యాసులను ఫాలో చేస్తారు. నమస్కరిస్తున్నారు అంటే వారిని అడగాలి, తప్పకుండా సన్యాసుల కన్నా కూడా ఉన్నతమైనవారు ఎవరో ఉండి ఉంటారు! సన్యాసులు కూడా భగవంతుడి యొక్క సాధన చేస్తారు. ఈ రోజుల్లోనైతే చిత్రాలు కూడా చాలా తయారుచేసారు. అందరికన్నా ఉన్నతమైనవారిగా పరమాత్మనే ఉంచుతారు. ఇప్పుడు రాముడు లేక కృష్ణుని ముందు శివలింగాన్ని పెట్టడము, ఇది కూడా వారి పెద్దతనాన్ని చూపడమే. లేదంటే వారు శివుని పూజను ఏమైనా చేస్తారా. వారు స్వయమే రాజ్యం చేస్తారు. ఎప్పుడైతే వారు పతితంగా అవుతారో, అప్పుడు పూజించడం మొదలుపెడతారు. ఉన్నతోన్నతమైన నిరాకార పరమాత్మనే - పతితపావనుడు, సర్వుల సద్గతిదాత, అందరి ముక్తిదాత అని అంటారు. తమతో పాటు అందరినీ తీసుకువెళ్తారు. వారు మా తండ్రి అని మీకు తెలుసు. మనమందరము ఈ సమయంలో అనారోగ్యంగా ఉన్నాము, జ్ఞానంతో సదా ఆరోగ్యవంతులుగా మరియు సదా ఐశ్వర్యవంతులుగా అయిపోతారు. రోజు ఆపిల్ తినండి, అప్పుడు సదా ఆరోగ్యవంతులుగా అయిపోతారు అని అంటారు కూడా. ఇది మీరు ప్రాక్టికల్ గా చూస్తున్నారు. మాయ అందరినీ రోగగ్రస్తులుగా చేసేసింది. ఇప్పుడు అందరినీ ఆరోగ్యవంతులుగా, ఐశ్వర్యవంతులుగా చేసేవారు ఒక్క తండ్రి మాత్రమే. సూక్ష్మవతనంలో కూడా ఆత్మలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇక్కడ అనారోగ్య ఆత్మలున్నాయి, మళ్ళీ మూలవతనం నుండి ఆత్మలు మొదట వచ్చినప్పుడు సుఖాన్నే చూస్తాయి. కనుక తండ్రి బ్రహ్మా ద్వారా మనకు చాలా సుఖాన్ని ఇస్తారు. ఇప్పుడు వినాశనమైతే జరగాల్సిందే. ఈ యజ్ఞము ద్వారానే వినాశ జ్వాల వెలువడింది. శాంతి ఎలా ఏర్పడుతుంది అని వారు చర్చిస్తూ ఉన్నారు, కానీ తానొకటి తలిస్తే దైవం మరొకటి తలచినట్లు... అని కూడా అంటూ ఉంటారు. ఎప్పుడైతే వినాశనం జరుగుతుందో, శాంతి కూడా అప్పుడే ఏర్పడుతుంది. తర్వాత ఆత్మలందరూ ముక్తిధామానికి వెళ్ళిపోతారు. వినాశనం జరగడం తప్ప ఇంకే ఉపాయమూ ఉండనే ఉండదు. ఇది కూడా వారికి ఎవరు తెలియజేయాలి? ఈ భీష్మ పితామహులు మొదలైనవారికైతే చివర్లో జ్ఞానం లభించనున్నది.

పరస్పరంలో కలిసి ఒకటిగా అవ్వాలి అని మనుష్యులు శాంతి కోసం ఉపాయాలను వెతుకుతారు. కానీ అలా అయితే జరిగేదే లేదు. ఇంతకుముందు కూడా వినాశనం జరిగింది, యాదవులు మరియు కౌరవులు కూడా ఉన్నారు, గీతా భగవంతుడు కూడా వచ్చారు. ఇప్పుడిది పతిత ప్రపంచము, ఇందులో శ్రేష్ఠాచారులు ఎవరూ ఉండజాలరు. అందరికన్నా శ్రేష్ఠమైనవారు లక్ష్మీ-నారాయణులు, వీరే సత్యయుగంలో రాజ్యం చేసేవారు. ఇప్పుడైతే భ్రష్టాచారము వృద్ధి చెందుతూ వచ్చింది, కావున తప్పకుండా వినాశనం జరగాల్సిందే. వినాశనం తర్వాతనే అందరూ సుఖ-శాంతులను పొందగలరు. అందరికీ అర్థం చేయించాలి, మేము ఆది సనాతన దేవీ-దేవతా ధర్మానికి చెందినవారము అని. మొదట ఆ ధర్మమే ఉండేది, ఇప్పుడు లేదు. మళ్ళీ దాని స్థాపన జరుగుతూ ఉంది. ఈ సమయంలో మనం బ్రాహ్మణులము, దేవతలము కాదు. ఎప్పుడైనా ఎవరైనా భాషణ చేయడానికి స్టేజ్ పైకి వస్తే, ఇది-ఇది చెప్తాను అని ఏవో సంకల్పాలు చేసి, ఆలోచించుకొని వస్తారు. నా పిల్లలకైతే ఏం మాట్లాడాలో తెలుసు. శాంతిని స్థాపన చేసేవారైతే ఒక్క సర్వుల సద్గతిదాత అయిన తండ్రి మాత్రమే, వారే ముక్తిదాత. అందరినీ తిరిగి తీసుకువెళ్ళే సమయం ఇదే.

బాబా పిల్లలను అడుగుతారు, పిల్లలూ, మీరు స్వయాన్ని సత్యయుగంలోకి వెళ్ళేందుకు యోగ్యులుగా భావిస్తున్నారా? రావణుడిపై విజయం పొందారా? బాబా, విజయం పొందేందుకు పురుషార్థం చేస్తున్నాము అని అంటారు. చేతులైతే అందరూ ఎత్తుతారు ఎందుకంటే సిగ్గుగా అనిపిస్తుంది. బాబా అంటారు, మీ ముఖాన్ని అయితే చూసుకోండి, ఎంత సమయం తండ్రిని స్మృతి చేస్తున్నారు? ఎలాంటి అవస్థ కావాలంటే, అంతిమంలో ఇంకెవ్వరూ గుర్తు రాకూడదు, అప్పుడు అంత మతి సో గతి జరుగుతుంది, కర్మాతీత అవస్థకు సమీపంగా వెళ్ళగలరు. ఎప్పుడైతే ఇతరుల సేవ చేస్తారో, అప్పుడే సదా హర్షితులుగా కూడా ఉండగలరు. మీరు ఆత్మిక సమాజ సేవకులు. మీరు తప్ప ఆత్మకు ఇంజెక్షన్ ఇంకెవరూ వేయలేరు. సద్గురువు జ్ఞానమనే అంజనము(కాటుక)ను ఇచ్చినప్పుడు మనసులోని అజ్ఞాన అంధకారం తొలగిపోతుంది... అని అంటూ ఉంటారు కూడా. నాకు మొత్తం సృష్టి యొక్క ఆదిమధ్యాంతాల జ్ఞానం లభించింది అని ఆత్మకు ఇప్పుడు తెలిసింది. ఆత్మ శరీరం ద్వారా జ్ఞానసాగరునితో ఈ విధంగా అన్నది. ఇప్పుడు మేము తిరిగి వెళ్ళాలి - ఇది చాలా సంతోషకరమైన విషయము. పాత వస్త్రాన్ని వదిలి కొత్త వస్త్రాన్ని తీసుకోవాలి. ఈ కారణంగా శ్యామ సుందర అన్న పేరు ఉంది.

మనం సుందరంగా ఉండేవారము, ఇప్పుడు శ్యామముగా అయిపోయాము, మళ్ళీ సుందరంగా అవుతామని మీకు తెలుసు. బాబా సుందరంగా తయారుచేస్తారు, మాయా రావణుడు శ్యామముగా చేస్తాడు. కామ చితిపై కూర్చోవడంతో శ్యామముగా అయిపోతారు. ఇవి చాలా అర్థం చేసుకోవాల్సిన సహజమైన విషయాలు. జ్ఞానమైతే విద్యార్థుల బుద్ధిలో నంబరువారుగానే ధారణ అవుతుంది. కొందరైతే చాలా మందబుద్ధి కలవారు ఉంటారు. చదివేవారు చాలా మందబుద్ధి కలవారు అని టీచర్ అంటారు. దేహాభిమానం చాలా ఉంది. ఆత్మాభిమానులుగా ఉన్నట్లయితే సదా హర్షితంగా ఉంటారు. ఆత్మ, ఆత్మను చూసి అనగా తన సోదరుడిని చూసి సంతోషిస్తూ ఉండాలి. బాబా పిల్లలను చూసి సంతోషిస్తారు.

బాబా అంటారు, పిల్లలూ, మిమ్మల్ని మాయ నుండి విముక్తులుగా చేసి తిరిగి నాతో పాటు తీసుకువెళ్ళడానికి నేను వచ్చాను. ఈ తనువులో శివబాబా ప్రవేశిస్తారు, అది కూడా తప్పకుండా భృకుటి మధ్యలోనే వస్తారు. పై నుండి గంగ ఏమైనా ప్రవహిస్తుందా. ఎద్దుపైన శివుని స్వారీని చూపిస్తారు. ఎద్దు భృకుటిలో శివుని చిత్రాన్ని చూపించారు. ఆత్మ అయితే తప్పకుండా భృకుటిలోనే ఉంటుంది. ఆత్మ స్థానం ఏదైతే ఉందో, అది తప్పకుండా అక్కడే కూర్చుంటుంది. గురువులు తమ శిష్యులను పక్కన కూర్చోబెట్టుకుంటారు. అలా, ఆ సద్గురువు కూడా వచ్చి పక్కన కూర్చుంటారు. గురు బ్రహ్మ అని అంటారు, విష్ణువును లేక శంకరుడిని గురువు అని అనరు. ఆ బ్రహ్మనే తర్వాత విష్ణువు యొక్క రెండు రూపాలుగా అవుతారు. గురువు అని శివుడిని అనవచ్చు ఎందుకంటే అందరికీ సద్గతినిస్తారు. ఎంతైనా, ఉన్నతోన్నతమైనవారు భగవంతుడు. ఎంత మంచి రీతిలో అర్థం చేయించడం జరుగుతుంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సదా హర్షితంగా ఉండేందుకు ఆత్మాభిమానులుగా అవ్వాలి. ఆత్మలైన మనము పరస్పరంలో సోదరులము, ఈ దృష్టిని పక్కా చేసుకోవాలి.

2. ఆత్మిక సమాజ సేవకులుగా అయి ఆత్మకు జ్ఞానం యొక్క ఇంజెక్షన్ వేయాలి. అందరికీ ఆత్మిక సేవ చేయాలి.

వరదానము:- సంతుష్టత ఆధారంగా ఆశీర్వాదాలను ఇచ్చే మరియు తీసుకునే సహజ పురుషార్థీ భవ

ఎవరైతే స్వయం సంతుష్టంగా ఉంటూ, అందరినీ సంతుష్టపరుస్తారో, వారికే సర్వుల ఆశీర్వాదాలు లభిస్తాయి. ఎక్కడైతే సంతుష్టత ఉంటుందో, అక్కడ ఆశీర్వాదాలు ఉంటాయి. ఒకవేళ సర్వ గుణాలను ధారణ చేయడంలో లేక సర్వ శక్తులను కంట్రోల్ చేయడంలో శ్రమ అనిపిస్తే, దానిని కూడా వదిలేయండి, కేవలం అమృతవేళ నుండి మొదలుకొని రాత్రి వరకు ఆశీర్వాదాలను ఇచ్చే మరియు ఆశీర్వాదాలను తీసుకునే ఒక్క పనినే చేసినట్లయితే, ఇందులో అంతా వచ్చేస్తుంది. ఎవరైనా దుఃఖమిచ్చినా కూడా, మీరు ఆశీర్వాదాలను ఇవ్వండి, అప్పుడు సహజ పురుషార్థులుగా అయిపోతారు.

స్లోగన్:- ఎవరైతే సమర్పిత స్థితిలో ఉంటారో, వారి ముందు సర్వుల సహయోగము స్వతహాగా సమర్పితమవుతుంది.

మాతేశ్వరిగారి అమూల్యమైన మహావాక్యాలు

‘‘మనుష్యాత్మ తమ పూర్తి సంపాదన అనుసారంగా భవిష్య ప్రారబ్ధాన్ని అనుభవిస్తుంది’’

చూడండి, చాలా మంది మనుష్యులు ఎలా అనుకుంటారంటే, మా పూర్వ జన్మల యొక్క మంచి సంపాదన వలన ఇప్పుడు ఈ జ్ఞానం ప్రాప్తించింది అని, కానీ అటువంటి విషయమేమీ లేదు, పూర్వ జన్మకు మంచి ఫలం ఉంటుంది, ఇదైతే మనకు తెలుసు. కల్పం యొక్క చక్రము తిరుగుతూ ఉంటుంది, సతో, రజో, తమోలలోకి మారుతూ ఉంటుంది. కానీ డ్రామానుసారంగా పురుషార్థం ద్వారా ప్రారబ్ధము తయారయ్యే మార్జిన్ ఉంచడం జరిగింది. అందుకే, అక్కడ సత్యయుగంలో కొందరు రాజా-రాణి, కొందరు దాసీ, కొందరు ప్రజా పదవిని పొందుతారు. కావున ఇదే పురుషార్థం యొక్క సిద్ధి, అక్కడ ద్వైతము, ఈర్ష్య ఉండవు, అక్కడ ప్రజలు కూడా సుఖమయంగా ఉంటారు. రాజా-రాణి, తమ ప్రజలను ఎలా సంభాళిస్తారంటే, తల్లితండ్రులు తమ పిల్లలను సంభాళించినట్లు. అక్కడ పేదవారు, షావుకార్లు అందరూ సంతుష్టంగా ఉంటారు. ఈ ఒక్క జన్మ యొక్క పురుషార్థంతో 21 తరాల కోసం సుఖాన్ని అనుభవిస్తారు. ఇది అవినాశీ సంపాదన, ఈ అవినాశీ సంపాదనలో అవినాశీ జ్ఞానం ద్వారా అవినాశీ పదవి లభిస్తుంది. మనం ఇప్పుడు సత్యయుగీ ప్రపంచంలోకి వెళ్తున్నాము, ఈ ప్రాక్టికల్ ఆట నడుస్తుంది, ఇక్కడేమీ మాయమంత్రాల యొక్క విషయం లేదు. అచ్ఛా - ఓం శాంతి.